


# అమ్మఒడి



పాఠం పేరు: అమ్మఒడి

తరగతి: 6 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 10

N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ID.NO:0718450

## సాధించాల్సిన సామార్థ్యాలు:-

అ) అవగాహన – ప్రతిస్పందన

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని గేయాన్ని భావయుక్తంగా చదివి, భావాన్ని సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని గేయాన్ని సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం. ఇచ్చిన కవితను చదివి, నియోజనాలను పూర్తిచేయడం.

ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత

III.స్వీయరచన: పాఠ్యాంశాన్ని అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: ఇచ్చిన నియోజనాల ఆధారంగా నూతన గేయాన్ని రాయడానికి ప్రయత్నిస్తారు.

ఇ) భాషాంశాలు

V. పదజాలం: వర్ణమాలను, '0' (పూర్ణబిందువు) ను ఉపయోగించడం తెలుసుకొని రాయగల్గడం, పదక్రమాలను మొ.న పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ఈనాటి సమాజంలో మానవ సంబంధాలు, నైతిక విలువలు, బంధాలు – బంధుత్వాలు, అనుబంధాలు, పెద్దలు, గురువుల పట్ల గౌరవాభిమానాలు, తల్లిదండ్రులపట్ల మమకారాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. వృద్దాశ్రమ,అనాధాశ్రమ సంస్కృతులు పెరుగుతున్న తరుణంలో అమ్మ ప్రేమను, గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

ఆ) ప్రక్రియ : గేయం

* మాత్రా ఛందోబద్దమై పాడుకోవడానికి అనుకూలంగా ఉండే రచనే గేయం.

ఆ) ఆధారం : బాలబంధు శ్రీ .బి.వి.నరసింహారావు గారి సంపూర్ణ రచనలు రెండవ సంకలనంలోనిది.

ఇ) ప్రత్యేకత : అమ్మ గొప్పతనాన్ని తెలియజేస్తూ, అమ్మ బిడ్డపై చూపించే మమకారాన్ని గుర్తుచేస్తుంది. అమ్మ ఒడి అందరికీ బడి-గుడి. తల్లి తన మాటలలో, చేతలలో స్వచ్ఛమైన, ఉత్తమమైన ప్రేమను నిరంతరం చూపిస్తూ తన బిడ్డల ఎదుగుదలకు పరితపిస్తుంది.

ఇది అభినయం చేస్తూ పాడుకోవడానికి అనువైన గేయం.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. అమ్మఒడి గేయం భావంతో ,రాగంతో పాడగలగడం.

2. తల్లిదండ్రుల పట్ల మమకారాన్ని, అనురాగాన్ని పెంపొందించుకుంటూ వారిపట్ల గౌరవాన్ని ప్రదర్శించడం.

3. అమ్మ,నాన్న /సంరక్షకుల సేవలను సొంతమాటల్లో చెప్పగలగడం.

4. వర్ణమాలను,సరళ పదాలను,వాక్యాలను చదవగలగడం,రాయగలగడం.

ఉ). పరిశీలనా గ్రంథాలు: శ్రీ.బి.వి.నరసింహారావుగారి సంపూర్ణ రచనలు రెండవ సంకలనం. తెలుగు నిఘంటువు, పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ<br>పీరియడ్ | వినడం – ఆలోచించి మాట్లాడడం<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | 1. ఉపోద్ఘాతం-పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం.<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>పుట్టిన నాటినుండి తన బిడ్డ సర్వతోముఖాభివృద్ధిగా ఎదగాలని కోరుకుంటూ అనునిత్యం బిడ్డను కంటికి రెప్పలా కాపాడుకొనే అమ్మ గొప్పతనాన్ని తెలియజేస్తూ *శీర్షికా ప్రకటనం నల్లబల్లపై గావిస్తాను*<br>2. బోధన,చర్చ - అవగాహన<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*పద్య ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br>**అమ్మఒడి**<br>గేయం<br>* మాత్రా ఛందోబద్ధమై పాడుకోవడానికి అనుకూలంగా ఉండే రచనే గేయం. | 1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. అమ్మ పిల్లలకు ఏమి చెబుతుంది?<br>3. అమ్మ పిల్లల కోసం ఏమేమి చేస్తుంది?<br><br>*మీ అమ్మ నీకుఎలాంటి సేవలు చేస్తుందో తెల్పండి.<br>* మీ తల్లి నీకు చదువులో ఎలా సహాయం చేస్తుంది?<br>.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 2వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | **పాఠ్యాంశ బోధన – చర్చ – వివరణ**<br><br>అమ్మ ఒడి చదువులబడి మా<br>యమ్మ ఒడి నాకొక గుడి<br>అమ్మ చూపును ఒరవడి, దై<br>వమ్ము కంటెను త్వరపడి<br>అమ్మ చెప్పిన సుద్దులు, అని<br>శమ్ము ఒప్పిన బుద్ధులు<br>అమ్మ పెదవులపై హాసము ని<br>త్యమ్ము మాకు వికాసము<br>అమ్మ మంజుల భాషణం , శ్రా<br>వ్యమ్ము వీనుల భూషణం . | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**పాఠ్యాంశ బోధన – చర్చ – వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని గేయాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ గేయ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | <br>**భావం**<br>మా అమ్మ తన ఒడిలోనే నాకు ఎన్నో సంగతులు నేర్పిన నా తొలిగురువు. నన్ను ఎల్లప్పుడూ కాపాడుతూ బాగోగులు చూసే నా ప్రత్యక్ష దైవం.<br>అందుకే మా అమ్మ ఒడి నాకు బడి,గుడి. దేవునికంటే ముందే త్వరపడుతూ నా భవితకు ఒరవడి చూపిస్తుంది.<br>అమ్మచెప్పే మంచిమాటలు ఎల్లప్పుడూ ఉపకరించే తెలివితేటలు. అమ్మ పెదవులపై చిరునవ్వు మాకు నిరంతరం తెలివినిస్తుంది. అమ్మ అందమైన మాటలు వినడం మాచెవులకే అలంకారం. | 1. అమ్మ ఒడి ఎలాంటిది ?<br>జ) అమ్మ ఒడి చదువుల బడి,గుడి<br>2. అమ్మ పిల్లలకు ఏమి చూపుతుంది?<br>జ) ఒరవడి (మార్గదర్శకత్వం)<br>3. అమ్మ చెప్పిన సుద్దులు ఎలాంటివి?<br>జ) ఎల్లప్పుడూ బుద్ధులు నేర్పుతాయి<br>అమ్మ పెదవుల హాసము ని<br>త్యమ్ము మాకు వికాసము<br><br>**అర్థాలు**<br>1.ఒరవడి = మార్గదర్శకత్వం<br>2.అనిశము = ఎల్లప్పుడూ<br>అమ్మ =తల్లి,మాత (సమానార్థక పదాలను వ్రాయండి)<br>ఒడి = అంకం , అంకతలము<br><br>**ఇంటి పని**<br>1. అమ్మ నీకు ఎలాంటి మాటలు చెప్తుంది?<br>2. ఈ గేయ భాగంలోని పదాలకు అర్థాలు వ్రాయుము? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ పీరియడ్ | **పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>అమ్మ హృది అనురాగము, ది<br>వ్యమ్ము భవ్యము యోగము<br>అమ్మ చల్లని కరములు దా<br>నమ్మునకు ఆకరములు<br>అమ్మ చరణ తలమ్ములు క్షే<br>మమ్ము పండు పొలమ్ములు<br>అమ్మ కన్నుల కాంతులు లో<br>కమ్మునకు సుఖశాంతులు<br>అమ్మయే నా సర్వము ధై<br>ర్యమ్ము బలము గర్వము | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని గేయాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ గేయ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | <br>అమ్మ ప్రేమ ఉత్తమమైనది, శుభకరమైనది, అన్నిటినీ సమకూర్చేది. అమ్మ చల్లని (నేలైనా) చేతులు దానధర్మాలకు నిలయాలు. అమ్మ పాదాలు తాకిన నేల శుభాలు పండించే పొలం వంటిది. అమ్మ కళ్ళల్లోని కాంతులు లోకానికి సుఖాన్ని, శాంతిని ఇస్తాయి. అమ్మే నా ధైర్యం, బలం, గర్వం, సర్వస్వం.<br>**అర్థాలు**<br>కరములు= చేతులు<br>చరణములు = పాదాలు<br>ఆకరము=నిలయము<br>**సమానార్థక పదాలు**<br>ఆకరము=నిలయము,స్థానము<br>కన్నులు=నేత్రాలు,నయనాలు<br>సర్వము=సమస్తము,మొత్తము | 1.అమ్మ ప్రేమ ఎలాంటిది?<br>జ) అమ్మ ప్రేమ ఉత్తమమైనది, శుభకరమైనది, అన్నిటినీ సమకూర్చేది .<br>2. అమ్మ తాకిన నేల ఎలాంటిది?<br>జ) . అమ్మ పాదాలు తాకిన నేల శుభాలు పండించే పొలం వంటిది.<br>**అర్థాలు**<br>1. కరములు= చేతులు<br>2. చరణములు = పాదాలు<br>కన్నులు (సమానార్థక పదాలు వ్రాయండి)<br>* కన్నులు=నేత్రాలు,నయనాలు<br>**ఇంటి పని**<br>1.కవి అమ్మే ధైర్యం అని అన్నాడు ఎందుకు?<br>2.పాఠ్యాంశాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పాడటం నేర్చుకోండి. |

-prepared by N.పార్థ సారధి. S.A (TEL) 9866647047

# ౩వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | కవి పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>* బొమ్మల ఆధారంగా కవి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br>**కవి పరిచయం-చదివించుట - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవి గురించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవి గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,చార్టు<br><br>కవి పేరు : బాడిగ వెంకట నరసింహారావు<br>కాలం:15.08.1913 - 06.01.1994<br>జన్మస్థలం: కృష్ణా జిల్లా, కౌతవరం<br>**బాలలరచనలు** :బాల రసాలు, పాలబడిపాటలు, ఆవు – హరిశ్చంద్ర , బాలతనం,చిన్నారిలోకం, పూల బాలలు,ఋతువాణి– వి. మొ . రచనలు.<br>**అనార్కలినరసింహారావు** :వింజమూరిలక్ష్మీ నరసింహారావు రచించిన అనార్కలి నాటకంలో అనార్కలి పాత్ర ధరించి‘**అనార్కలి నరసింహారావు**’గా ప్రసిద్ధి .<br>**బిరుదులు:** *బాల బంధు,అనార్కలి నరసింహారావు.* | 1. రావినూతల ప్రేమకిషోర్ రచించిన రచనలు తెల్పండి?<br>జ) శ్రమవర్ధిత, అజమాయిషి,నిశి మొ.వి.<br><br>**ఇంటి పని**<br>ఈ పాఠ్యభాగ కవి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>ఉక్తలేఖనం<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>ఉక్తలేఖనం<br> | చదువు – వికాసం – భాషణం – సుఖశాంతులు – యోగం - అమ్మ – బుద్ధులు – ధైర్యం - ము.వి.<br>**ఇంటి పని**<br>తప్పులుగా రాసిన పదాలను సాధన చేసి మరలా రాయండి |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠ్యాంశాన్ని ఏమేరకు అర్థం చేసుకున్నారో, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.గేయం లోని భావాన్ని తెలుసుకోవడంలో , గేయ పఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని కవిత్వాన్ని భావానికి తగినవిధంగా చదివిస్తాను.<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.కవితను చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగానాశక్తిని తెలుసుకొంటాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | 1.అమ్మ ఒడి గేయాన్ని రాగయుక్తంగా,భావయుక్తంగా పాడండి.<br>2. 'అమ్మ ప్రేమ ఉత్తమమైనది' దీనిని సమర్థిస్తూ చర్చించండి.<br>కింది వాక్యాలు జతపరచండి<br>1.అమ్మచెప్పే మంచిమాటలు ( ) అ)నిరంతరం తెలివినిస్తుంది<br>2.అమ్మ పెదవులపై చిరునవ్వు ( )ఆ)అమ్మ చల్లనిచేతులు<br>3.దానధర్మాలకు నిలయాలు ( )ఇ) ఎల్లప్పుడు ఉపకరించే తెలివితేటలు<br><br>**కవితపై ప్రశ్నలు**<br>1.కొండంత ధైర్యం ఇచ్చేదీ ఎవరు?<br>..............................................<br>2.నాన్న గాంభీర్యం ఎలాంటిది?<br>....................................<br>3.కల్పవృక్షంతో నాన్నను ఎందుకు పోల్చారు?<br>...................................................<br>4.ఈ కవితకు తగిన శీర్షిక రాయండి.<br>................................................<br><br>**ఇంటి పని**<br>నాన్న గురించి ఒక కవితనుమీరు రాయండి |

## 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | **ఇంటి పని**<br>i) "అమ్మ ఒడి" గేయం కవి గురించి రాయండి.<br>ii) అమ్మ ఒడి –చదువుల బడి అని కవి ఎందుకన్నారు?<br>iii) అమ్మ మాటలు పిల్లలకు ఎలా ఉపకరిస్తాయి<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత  | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామర్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు-సృజనాత్మకత**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.సృజనాత్మకంగా,వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**సృజనాత్మకత అంశం:**<br>పాఠశాల గొప్పతనం తెలిసేలా కింది గేయాన్ని పొడిగించండి<br>అందమైన మా బడి<br>తెలివినేర్పే మా గుడి .......<br><br>ఆలనకేమో అమ్మఒడి<br>పాలనకేమో నాన్న ఒడి<br>చదువులకేమో మా బడి<br>ఆటపాటల ఒడి<br>ఆదర్శాలకు చక్కని గుడి<br>చక్కనైనది మాబడి<br>చదువులు చెప్పే గర్భగుడి | **ఇంటి పని**<br>i) అమ్మ గొప్పతనాన్ని పాఠం ఆధారంగా సొంతమాటల్లో రాయండి<br>ii) నాన్న/సంరక్షకుని గొప్పతనం రాయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౭ వ<br>పీరియడ్ | భాషాంశాలు<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల ప్రాధాన్యతను గుర్తు పెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>వర్ణమాలపై ఇచ్చిన కృత్యాలను నిర్వహిస్తాను<br>1.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>2. వర్ణమాలను, పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>3.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>4..దోషాలను సరిచేస్తాను.<br>5.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.<br>3. వర్ణమాలలోని అక్షరాలలో మరికొన్ని పదాలను వ్రాయండి.<br>(ఉక్తలేఖనం వ్రాయిస్తాను) | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**వర్ణమాల చార్టు**<br>అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ<br>ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః<br>క ఖ గ ఘ ఙ<br>చ చ ఛ జ జ ఝ ఞ<br>ట ఠ డ ఢ ణ<br>త థ ద ధ న<br>ప ఫ బ భ మ<br>య ర ల వ శ ష స హ ళ క్ష ఱ<br>**అ,బ,శ, ఫ,ఠ,భ,ధ,ఖ,థ,ఢ**<br>1. -లపం 2.కం-ఠం 3.- రక<br>4.ఆ –భరణం 5. ప-కం 6. ఇం -నం<br>7.-తకం 8.స –లం 9.శం –ఖం<br>10. -మరుకం<br>ఉకలేఖనం నిర్వహిస్తాను | **ఇంటి పని**<br>* క్రింది పదాలను చదవండి.పదాలలోని అక్షరాలను వర్ణమాలలో ◯ చుట్టి వ్రాయండి.<br>1. ఆశ 7. ఐర<br>2. కల 8.ఊయల<br>3. ఈక 9.ఘునత<br>4.ఓడ 10.అచట<br>5. ఉమ 11. సహజ<br>6.ఎర 12.ఔషధం<br>2. క్రింది వానిలో సరైన అక్షరాలను ఖాళీలలో ఉంచి పదాలను వ్రాయండి<br>1. బలపం 2........ 3.......... 4..........<br>5........... 6.......... 7......... 8...........<br>9........... 10............ |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౨ వ పీరియడ్ | భాషాంశాలు  | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్ధ్యాల సాధన – భాషాంశాలు**<br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల ప్రాధాన్యతను గుర్తు పెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>1.ఖాళీలను సరైన అక్షరాలతో పూరింపజేయిస్తాను<br>2.పదాలలోనితేడాలను గుర్తించుట, అవసరమైన చోట సున్నా చుట్టించి సరైన పదాలను రాయించుతాను<br>3. పదపట్టిక నియోజనాలను పూర్తిచేస్తారు.<br>5.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**పదాల తేడాలు గుర్తించుట**<br>*అ)1. పదాలను చదివి తేడాలను గుర్తించండి (ం) ఉపయోగించి మరికొన్ని పదాలను వ్రాయండి.*<br>1.కల – కలం 2. పడగ – పండగ 3.జల - జలం<br>*2. క్రింది అక్షరాలకు అవసరమైన చోట "ం"ను చేర్చి సరైన పదాలను రాయండి.చదవండి.*<br>ఉదా: అద : అందం<br>1. దంతం 2. చందనం 3.రంగం 4.జయం<br>*3.క్రింది అక్షరాలలో "ం"ను సరైన చోట ఉంచి పదాలను రాయండి.చదవండి.*<br>ఉదా:వంర : వరం<br>1. దడం : దండ 5. గంమన :గమనం<br>2.రంణ : రణం 6.పంయన : పయనం<br>3. జంన : జనం 7.మడంపం:మండపం<br>4 . క్రింది పదాలలో అక్షరాలలోని తేడాను గమనింపజేసి,చదవించి, రాయిస్తాను. అర్ధాలను ఉక్తలేఖనం రాయిస్తాను.<br>1.కరం :చేయి 4.లత :తీగ<br>ఖరం : గాడిద కథ :చరితము | *అ)1. పదాలను చదివి తేడాలను గుర్తించండి (ం) ఉపయోగించి మరికొన్ని పదాలను వ్రాయండి.*<br>1.కల – ..... 2. పడగ – ..... 3.జల - ......<br>4. జట – .... 5.కడ –..... 6.జయ – ........<br>*2. క్రింది అక్షరాలకు అవసరమైన చోట "ం"ను చేర్చి సరైన పదాలను రాయండి.చదవండి.*<br>1. దత:............. 2. చదన :..................<br>3.రగ :................ 4.జయ:.........<br>*3.క్రింది అక్షరాలలో "ం"ను సరైన చోట ఉంచి పదాలను రాయండి.చదవండి.*<br>1. దడం : ............. 5. గంమన :..................<br>2.రంణ :................ 6.పంయన :...............<br>3. జంన :.............. 7.మడంపం:..................<br>4 . క్రింది పదాలలో అక్షరాలలోని తేడాను గమనించి,చదవి, రాయండి. అర్ధాలను ఉక్తలేఖనం రాయండి.<br>1.కరం :............ 4.లత :...........<br>ఖరం :............. కథ :........... |

<table>
<tr><th>పీరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసన్యూహాలు - అనుభవాలు</th><th>సామగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>10 వ పీరియడ్</td>
<td>భాషాంశాలు</td>
<td><u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u><br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br><u>సామార్ధ్యాల సాధన – భాషాంశాలు</u><br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల ప్రాధాన్యతను గుర్తుపెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>1. అక్షరాలను క్రమపరచి సరైన పదాలుగా రాయిస్తా .<br>2. పట్టికలలోని పదాలను చదవి రెండేసి పదాలను కలిపి అర్థవంతమైన పదబంధం లేదా వాక్యంగా చదవిస్తాను,రాయిస్తాను.<br>3. పదపట్టిక నియోజనాలను పూర్తిచేస్తారు.<br>5.భాషాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.</td>
<td>నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>5 . క్రింది అక్షరాలను క్రమపరచి సరైన పదాలుగా రాయండి. చదవండి.<br>ఉదా: రఅక: అరక<br>1. లబత : తబల 2.డవప : పడవ<br>3.జనవ : వనజ 4.రంగన : నగరం<br>6.పట్టికలలోని పదాలను చదవి రెండేసి పదాలను కలిపి అర్థవంతమైన పదబంధం లేదా వాక్యంగా చదవండి,రాయండి<br>
<table>
<tr><td>అమల</td><td>పంట</td><td>ఉదా:శంఖంఊదగలం</td></tr>
<tr><td>శనగ</td><td>పలక</td><td></td></tr>
<tr><td>మర</td><td>గంప</td><td></td></tr>
<tr><td>శంఖం</td><td>పడవ</td><td></td></tr>
<tr><td>హంస</td><td>వంశం</td><td></td></tr>
<tr><td>పడవ</td><td>మండపం</td><td></td></tr>
<tr><td>దశరథ</td><td>ఊదగలం</td><td></td></tr>
<tr><td>శనగల</td><td>పయనం</td><td></td></tr>
<tr><td>ఘనతగల</td><td>నడక</td><td></td></tr>
<tr><td>మంగళకర</td><td>తనయ</td><td></td></tr>
</table></td>
<td>5 . క్రింది అక్షరాలను క్రమపరచి సరైన పదాలుగా రాయండి. చదవండి.<br>1. లబత :......... 2.డవప :............<br>3.జనవ :.......... 4.రంగన : ...........<br>6.పట్టికలలోని పదాలను చదవి రెండేసి పదాలను కలిపి అర్థవంతమైన పదబంధం లేదా వాక్యంగా చదవండి,రాయండి<br>ఉదా: శంఖం ఊదగలం<br>శనగ పంట<br>మర పడవ<br>............................<br>............................<br>............................<br></td>
</tr>
</table>

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 8వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| **** | నేనివి చేయగలనా? | <u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u><br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.

** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.




(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి.

- అక్షరార్చన.కామ్